# గిరిజన కూలీల సమ్మె విరమణ

1-2-86

రంపచోడవరం, జనవరి 30 [న్యూస్‌టుడే] ఈ ప్రాంతంలోని ప్రభుత్వ నిర్మాణపనులు చేపట్టిన కూలీలకు ప్రతిఫలం పెంచడానికి కంట్రాక్టర్లు ఒప్పుకున్నందున గిరిజన కూలీలు సమ్మె విరమించి మొన్నటినుండి పనులకు హాజరవుతున్నట్లు రంపచోడవరం మండల కాంగ్రెస్ ఐ అధ్యక్షుడు శ్రీ ఎం త్రిమూర్తులు తెలిపారు. కూలీరేటు పెంచమని కోరుతూ కూలీలు ఈ నెల 27వ తేదీ నుండి పనులు బహిష్కరించారని ప్రస్తుతం సమస్య పరిష్కారమయిందని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో పదమూడు రూపాయలనుంచి పదిహేను రూపాయల వరకు చెల్లించే కూలి ఇక్కడ ఎనిమిది నుండి తొమ్మిది రూపాయలకు పడిపోయిందని చెప్పారు. కనీసం జిల్లా కలెక్టర్ ప్రకటించిన కూలిరేట్లు అమలుపరచాలని ఆయన కోరారు.